

ప్రజల ఆరోగ్య రక్షణకే ప్రాధాన్యం

జంగారెడ్డిగూడెం: ప్రతిపక్షాలు దుబారా ఖర్చు, పబ్లిసిటీ అంటూ విమర్శలు గుప్పిస్తున్నా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అవేమి పట్టించుకోకుండా ప్రజల ఆరోగ్య రక్షణను దృష్టిలో పెట్టుకుని జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ముందుకు తీసుకు వెళుతున్నారని ఎంపీ కోటగిరి శ్రీధర్ అన్నారు. జంగారెడ్డిగూడెంలో శనివారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వ్యాధి వచ్చిన తరువాత చికిత్స కన్నా, వ్యాధి రాకుండా ముందస్తుగానే పరీక్షలు నిర్వహించి అప్రమత్తం చేయడం మంచిదని భావించి సీఎం వైఎస్ జగన్ ప్రతీ పట్టణం, గ్రామాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల ఫలితంగా వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ 175 స్థానాల్లో విజయం సాధ్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ వైద్యశిబిరంలో మొత్తం 503 మంది వైద్య సేవలు పొందారని కమిషనర్ భవానీ ప్రసాద్ తెలిపారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి, వైస్ చైర్మన్‌లు ముప్పిడి అంజి, కంచర్ల వాసవీ రత్నం, ఉభయగోదావరి జిల్లాల బూత్ కమిటీల కోఆర్డినేటర్ బీవీఆర్ చౌదరి, వైఎస్సార్ సీపీ పట్టణాధ్యక్షులు చిటికెల అచ్చిరాజు, బత్తిన చిన్న తదితరులు పాల్గొన్నారు.




జంగారెడ్డిగూడెం: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీ కోటగిరి శ్రీధర్


కొయ్యలగూడెం: పరింపూడిలో విద్యార్థినికి కళ్లజోడు పెడుతున్న పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు


ద్వారకాతిరుమల: గొల్లగూడెంలో ఆరోగ్య సురక్ష కిట్లను అందజేస్తున్న గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు

పేదలకు చేరువైన కార్పొరేట్ వైద్యం

ద్వారకాతిరుమల: జగనన్న ఆరోగ్య సురక్షతో పేదలకు కార్పొరేట్ వైద్యం మరింత చేరువైందని గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. గొల్లగూడెంలో శనివారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పలువురికి జగనన్న ఆరోగ్య సురక్ష కిట్లను పంపిణీ చేశారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ప్రతాపనేని వాసు, వైస్ ఎంపీపీలు యలమర్తి దుర్గాదేవి, ఓగిరాల చంద్ర, జెడ్పీటీసీ చిగురుపల్లి శామ్యూల్, గ్రామ సర్పంచ్ బొండాడ నాగభూషణం పాల్గొన్నారు.

కొయ్యలగూడెం: పరింపూడి సచివాలయం–2 పరిధిలో ఎంపీడీవో ఆర్.బేబీ శ్రీ లక్ష్మి ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి సంక్షేమాల వెల్లువతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చరిత్ర సృష్టిస్తున్నారని, ఇప్పుడు రాష్ట్రంలో ఆరోగ్య విప్లవ హవా నడుస్తోందని అన్నారు. ప్రభుత్వం ఊహించిన దానికన్నా మెరుగైన ఫలితాలు సురక్ష శిబిర నిర్వహణ ద్వారా వస్తున్నాయని తెలిపారు. అనంతరం రోగులకు ఔషధాల కిట్లను పంపిణీ చేశారు. జెడ్పీటీసీ దాసరి శ్రీలక్ష్మి, ఎంపీపీ గంజిమాల రామారావు, సర్పంచ్ ముప్పిడి విజయ కుమారి తదితరులు పాల్గొన్నారు.

చింతలపూడి: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రతి కుటుంబానికి ఆరోగ్య భద్రత కల్పించాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జగ్గవరపు జానకిరెడ్డి అన్నారు. ప్రగడవరం గ్రామ సచివాలయం వద్ద సర్పంచ్ టి భూపతి అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. వైద్యులు గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందచేశారు. జెడ్పీటీసీ మొలుగుమాటి నీరజా సుధాకర్, ఎంపీపీ డా బి రాంబాబు నాయక్, సర్పంచ్ భూపతి, వైస్ సర్పంచ్ ఎస్ రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెం రూరల్: తిరుమలాపురంలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ కొదమ జ్యోతి, జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ రోగులకు మందుల కిట్లు పంపిణీ చేశారు. సర్పంచ్ కనుపర్తి శ్రీనివాస్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు వామిశెట్టి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.







గర్భిణుల రక్తహీనత నివారణకు 'అక్షజ'

బుట్టాయగూడెం: గర్భిణీలలో రక్తహీనత నివారణకు 'అక్షజ' కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శర్మిష్ట తెలిపారు. రెడ్డిగణవరంలోని హెల్త్ సెంటర్, అంగన్‌వాడీ కేంద్రాన్ని శనివారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా అక్షజ కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులకు ఇస్తున్న ప్రోటీన్ కలిగిన పొడి, మునగాకులతో తయారు చేసిన లడ్డూలతో కూడిన న్యూట్రిషన్ తీసుకోవడం వల్ల వచ్చే ఆరోగ్యం గురించి వివరించారు. అనంతరం డెంగీ, మలేరియా జ్వరాల నివారణపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. కార్యక్రమంలో నోడల్ అధికారి డాక్టర్ నరేంద్ర కృష్ణ, డాక్టర్ సుధాకర్, డాక్టర్ ప్రియదర్శిని, డాక్టర్ జ్ఞానేశ్వరి, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ పి.పెద్దిరాజు, సీడీపీఓ ఈ.తులసి తదితరులు పాల్గొన్నారు. అలాగే జీలుగుమిల్లి మండలంలో కూడా అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించారు.


రెడ్డిగణపవరం అంగన్‌వాడీ కేంద్రంలో లడ్డూలు పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో శర్మిష్ట















డ్రోన్ సర్వేతో భూ సమస్యలకు చెక్

పోలవరం రూరల్: గ్రామాల్లో నెలకొన్న భూసమస్యల పరిష్కారానికి జగనన్న శాశ్వత భూ హక్కు, భూరక్ష కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి అన్నారు. శనివారం ఇటుకలకోట పంచాయతీ పరిధిలో డ్రోన్ ద్వారా రీ సర్వే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రోన్ సర్వేకు రైతులు సహకరించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు బుగ్గా మురళీకృష్ణ, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

శ్రీలలితా త్రిపుర సుందరీ దేవిగా దర్శనం



ద్వారకాతిరుమలలో శ్రీ లలితా త్రిపుర సుందరీదేవి అలంకరణలో దర్శనమిస్తున్న కుంకుళ్లమ్మ తల్లి



జంగారెడ్డిగూడెంలో కెంపులతో గంగానమ్మ అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న మహిళలు

జంగారెడ్డిగూడెం: దేవీ శరన్నవరాత్రులు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఏడోరోజు అమ్మవారు దుర్గాదేవి, శ్రీలలితా త్రిపుర సందరీ దేవి అలంకరణలో దర్శనమిచ్చారు. జంగారెడ్డిగూడెం గ్రామదేవత గంగానమ్మ తల్లి దుర్గాదేవిగా దర్శనమివ్వగా అమ్మవారికి కెంపులతో పూజలు నిర్వహించారు. ముత్యాలమ్మ నూకాలమ్మ, వాసవీ మాత లలితా త్రిపుర సుందరీదేవిగా పూజలందుకున్నారు.

ద్వారకాతిరుమల: క్షేత్ర దేవత శ్రీ కుంకుళ్లమ్మ తల్లి శనివారం శ్రీ లలితా త్రిపుర సుందరీదేవి అలంకరణలో భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించారు. అలాగే క్షేత్రంలోని ఆర్యవైశ్య కల్యాణ మండప ఆవరణలోని ఆలయంలో కొలువైన శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారు శ్రీ దుర్గాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.

పోలీసు అమరవీరులకు జోహార్లు

కొయ్యలగూడెం: పోలీసు అమరవీరులకు ఎమ్మెల్యే బాలరాజు, పోలీసులు నివాళులు అర్పించారు. శనివారం ఎస్సై జీజే విష్ణువర్ధన్ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్‌స్టేషన్ వద్ద పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బాలరాజు మాట్లాడుతూ పోలీసుల సంక్షేమానికి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కరోనా విలయంలో విధులలో ప్రాణాలు కోల్పోయిన పోలీసుల కుటుంబాలకు ప్రభుత్వ సాయం తరపున ఒక్కో కుటుంబానికి రూ.17 లక్షలు అందజేశామన్నారు. పోలీస్ ఇన్సూరెన్స్‌ను రూ.30 లక్షల నుంచి రూ.75 లక్షల బీమా కవరేజీకి పెంచేలా సీఎం వైఎస్ జగన్ బ్యాంకర్లతో మాట్లాడి ఒప్పించారన్నారు. హోంగార్డుల జీతాన్ని రూ.12 వేల నుంచి రూ. 21,300 పెంచిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానిదే అన్నారు. హెడ్ కానిస్టేబుళ్లు జీఎస్ చలం, కె.రాజు, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి విష్ణు పాల్గొన్నారు.

బుట్టాయగూడెం(జీలుగుమిల్లి): జీలుగుమిల్లి సర్కిల్ కార్యాలయంలో శనివారం పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించి, అమరవీరులకు నివాళులు అర్పించారు. సీఐ బి.వెంకటేశ్వరరావు, ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



కొయ్యలగూడెంలో అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బాలరాజు

కుక్కునూరు: పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా సీఐ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్థానిక రామసింగారం సెంటర్ వద్ద కవాతు నిర్వహించారు. ఇన్‌ఛార్జ్ ఎస్సై సుకుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

పోలవరం రూరల్: స్థానిక ఏటిగట్టు సెంటర్‌లో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. సీఐ కె.విజయబాబు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.

రైతు భరోసా కేంద్రం ప్రారంభం

కొయ్యలగూడెం: నూతన సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్సార్ సీపీ క్లినిక్ సెంటర్లు, ప్రభుత్వ కార్యాలయ నూతన భవనాలతో గ్రామీణ ప్రాంతాల రూపురేఖలు పూర్తిగా మారిపోయాయని పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు పేర్కొన్నారు. రేపల్లెవాడ గ్రామంలో రూ.21 లక్షల వ్యయంతో నిర్మాణం పూర్తిచేసుకున్న రైతు భరోసా కేంద్రాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ వ్యవసాయాన్ని పండుగ చేసింది వైఎస్సార్ సీపీ ప్రభుత్వమేనన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మహిళలు, రైతులు అండగా నిలిచి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి మరోసారి సీఎంగా పట్టం కట్టాలని కోరారు. ఎంపీపీ గంజిమాల రామారావు, జెడ్పీటీసీ దాసరి శ్రీలక్ష్మి, ఏఎంసీ వైస్ చైర్మన్ తాడిగడప రామకృష్ణ, పీఏసీఎస్ అధ్యక్షుడు మంతెన సోమరాజు, ఎంపీటీసీ గంట శ్రీను, వైఎస్సార్ సీపీ రైతు నాయకులు అడప సత్తిబాబు, టి.సాయి, టి.వెంకటరావు, పాదం రాము, ధూళిపూడి బాబురావు పాల్గొన్నారు.

దోమల నివారణకు చర్యలు

టి.నరసాపురం: బొర్రంపాలెంలో దోమల నివారణకు అధికారులు చర్యలు చేపట్టారు. ఇటీవలగ్రామంలో జ్వరాల తీవ్రత ఎక్కువగా ఉండటంతో వైద్యారోగ్య శాఖ అధికారులు శనివారం ఇంటింటి సర్వే ప్రారంభించారు. పంచాయతీ అధికారులు సూపర్ శానిటేషన్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. డ్రెయిన్‌లలో సిల్ట్ తొలగించడం , చెత్తా చెదారాన్ని గ్రామ వెలుపలకు తరలించడంతో పాటు బ్లీచింగ్ పౌడర్‌ను వెదజల్లారు.

పారిజాతగిరిలో ప్రత్యేక పూజలు

జంగారెడ్డిగూడెం: స్థానిక గోకుల తిరుమల పారిజాతగిరి శ్రీవేంకటేశ్వర స్వామి వారికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవ, తోమాలసేవ, ఆరాధన, తీర్థప్రసాదాగోష్ఠి అనంతరం స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం నుంచి భక్తులతోపాటు అయ్యప్ప, భవానీ మాలధారులు స్వామివారిని దర్శనం చేసుకొని తమ మొక్కుబడులు చెల్లించుకున్నారు. జిల్లాలో వివిధ ప్రాంతాల్లో నుంచి భక్తులు కాలినడకన తరలివచ్చి పారిజాతగిరి శ్రీవేంకటేశ్వర స్వామివారిని దర్శించుకుని తరించారు. మైనన్నగూడెం గ్రామస్తులు పాకిరాం సత్యనారాయణ కుటుంబ సభ్యులు, మంతెన సత్యనారాయణ, దొడ్డ సత్యనారాయణ అన్నప్రసాద వితరణ చేశారు. దాతలను అర్చకులు నల్లూరి రవికుమార్ ఆచార్యులు వేద పండితుల ఆశీస్సులతో శ్రీస్వామి వారి శేషవస్త్రాలతో సత్కరించారు. కార్యక్రమాలను ఆలయ ఈవో మానికల రాంబాబు పర్యవేక్షించారు.

ప్రభుత్వ ఆసుపత్రి సేవలపై ప్రజల్లో విశ్వాసం



జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రిలో సూపరింటెండెంట్‌ను వివరాలు అడిగి తెలుసుకుంటున్న ఎంపీ శ్రీధర్

జంగారెడ్డిగూడెం: ప్రభుత్వాసుపత్రి సేవలపై ప్రజల్లో విశ్వాసం పెరగడం అభినందనీయమని, ఇది వైద్య సిబ్బంది, అధికారుల సమన్వయంతోనే సాధ్యమైందని ఎంపీ కోటగిరి శ్రీధర్ అన్నారు. జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రిని శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందుతున్న వైద్యసేవలను ఆయన పరిశీలించారు. సిబ్బంది నుంచి వైద్యసేవల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో ఎంపీ కోటగిరి శ్రీధర్ మాట్లాడారు. జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీలో ఉన్న 100 పడకల ఏరియా ఆసుపత్రిలో రోజుకు ఇన్‌పేషెంట్‌ల సంఖ్య 140 నుంచి 160 వరకు ఉండడం గర్వించదగ్గ విషయమన్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల మాదిరిగా ఏరియా ఆసుపత్రిలో వైద్య సేవలు లభిస్తుండడమే ఇందుకు కారణమన్నారు. పీడియాట్రిషియన్ డిపార్ట్‌మెంట్‌కు ఆలిండియా అవార్డు వచ్చిందని, పట్టుదల, మానవత్వంతో సిబ్బంది అందిస్తున్న సేవలకు ఇది నిదర్శనమన్నారు. ఈ ప్రాంతంవాడిగా, వైఎస్సార్ సీపీ ప్రతినిధిగా ఏరియా ఆసుపత్రి ఈ ప్రాంతంలోని ఉత్తమ ఆసుపత్రుల్లో ఒకటిగా నిలుస్తుందని గర్వంగా చెబుతున్నానని అన్నారు. ఏరియా ఆసుపత్రిలో మరో 50 బెడ్‌లు ఏర్పాటు చేస్తున్నామని, అదనపు నిధులతో మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు ఎంపీ చెప్పారు. ఏరియా ఆసుపత్రికి కేంద్రం నుంచి వచ్చిన మెరిట్ సర్టిఫికెట్‌లను ఎంపీకి సూపరింటెండెంట్ వివరించారు. చింతలపూడి 100 పడకల ఆసుపత్రిని త్వరలో ప్రారంభిస్తామని ఎంపీ చెప్పారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి, వైస్ ఛైర్మన్లు ముప్పిడి అంజి, కంచర్ల వాసవీ రత్నం, వైఎస్సార్ సీపీ పట్టణాధ్యక్షుడు చిట్‌కెల అచ్చిరాజు, జిలాని, నేట్రు గణేష్, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ బేబీ కమల, ఆసుపత్రి హెచ్‌డీఎస్ డైరెక్టర్ భావన రుషి తదితరులు పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికంగా సంక్షేమ లబ్ధి



దేవులపల్లిలో ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న చింతలపూడి ఎమ్మెల్యే ఎలీజా

జంగారెడ్డిగూడెం రూరల్: అర్హతే ప్రామాణికంగా ప్రతి కుటుంబానికీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ లబ్ధి అందించారని చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా అన్నారు. మండలంలోని దేవులపల్లిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ఎలీజా ప్రజల వద్దకు వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎలీజా మాట్లాడుతూ టీడీపీ హయాంలో సంక్షేమ పథకాలు అందక అర్హులైన ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనేవారన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందించడమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ప్రజల వద్దకు సంక్షేమ పాలనను తీసుకొచ్చిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే ఎలీజా అన్నారు. సంక్షేమం, అభివృద్ధి ఇలానే కొనసాగాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డే కావాలని ప్రజలంతా కోరుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ దోరేపల్లి సత్యనారాయణ, ఎంపీపీ కొదమ జ్యోతి, ఎంపీటీసీ ప్రగడ వెంకటలక్ష్మి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ వామిశెట్టి హరిబాబు, సచివాలయాల మండల కన్వీనర్ గురజాల పార్థసారథి, వైఎస్సార్‌సీపీ నాయకులు కేతినేని బాబు, ప్రగడ సోంప్రకాష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

సరిహద్దుల వద్ద ప్రత్యేక చెక్‌పోస్టులు



సత్తుపల్లిలో సరిహద్దు ప్రాంతాల ఏపీ, తెలంగాణ అధికారుల సమావేశం దృశ్యం

చింతలపూడి: తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల నేపథ్యంలో సరిహద్దు ప్రాంతమైన ఏలూరు జిల్లా, చింతలపూడి ఎస్ఈబీ పరిధిలో మద్యం, సారా, మత్తు పదార్థాల రవాణా జరగకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు ఎస్ఈబీ సీఐ సాయి స్వరూప్ చెప్పారు. శనివారం తెలంగాణ రాష్ట్రం సత్తుపల్లిలో తెలంగాణ ఎన్నికల నేపథ్యంలో ఖమ్మం జిల్లాకు సరిహద్దుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల ఎస్ఈబీ అధికారులు, తెలంగాణ రాష్ట్రం ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల ఎక్సైజ్ ఉన్నతాధికారుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం వివరాలను ఆయన స్థానిక విలేకరులకు వెల్లడించారు. మద్యం, సారా రవాణా, బెల్లం, పటిక పూర్తిగా నిషేధంపై సమావేశంలో చర్చించామన్నారు. మద్యం, సారా, గంజాయి రవాణాను అరికట్టేలా ఇరు రాష్ట్రాల అధికారుల సమన్వయంతో సరిహద్దు ప్రాంతాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేయాలని నిర్ణయించారన్నారు. ఖమ్మం జిల్లాకు సరిహద్దు ప్రాంతాలైన మేడిశెట్టివారిపాలెం, వెంకటాపురం, ముత్తగూడెం, పేరువంట గ్రామాల్లో సరిహద్దు చెక్‌పోస్టులు ఏర్పాటు చేయనున్నటు చెప్పారు. సమావేశంలో ఏలూరు అడిషనల్ ఎస్పీ నక్కా సూర్యచంద్రరావు, డీటీఎఫ్ సీఐ ధనరాజు, నూజివీడు, జంగారెడ్డిగూడెం, చింతలపూడి సీఐ, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారన్నారు.

ఆయకట్టు శివారు రైతుకూ నీరందిస్తాం

బుట్టాయగూడెం: దొరమామిడి సమీపంలోని గబ్బుల మంగమ్మతల్లి జల్లేరు జలాశయాన్ని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఎం.సూర్యతేజ శనివారం సందర్శించారు. జలాశయం నీటిని విడుదల చేసే గేట్లు మరమ్మతులకు గురవడంతో మైనర్ ఇరిగేషన్ అధికారులు పీఓ దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో ఆయన జలాశయాన్ని సందర్శించి గేట్లను పరిశీలించారు. గేట్ల మరమ్మతుల పనులను వెంటనే పూర్తిచేసి ఆయకట్టు రైతులకు సాగునీటి ఇబ్బంది కలుగకుండా చూడాలన్నారు. జలాశయము పరిధిలో సుమారు 4200 ఎకరాల వరకు సన్నచిన్నకారు రైతులు రబీ సీజన్‌లో వరి, మొక్కజొన్న, మిరప, పొగాకు, చెరకు తదితర పంటలు పండిస్తున్నారని వారందరికీ జలాశయం నీరే ఆధారమని దొరమామిడి సర్పంచ్ తెల్లం రాముడు తెలిపారు. దీనిపై పీఓ సూర్యతేజ మాట్లాడుతూ ఆయకట్టు శివారు రైతుకు నీరు అందించేలా కృషి చేస్తామని తెలిపారు. అలివేరు సర్పంచ్ కారం లక్ష్మి, ఎంపీటీసీ కొవ్వాసి గోవిందరాజు పాల్గొన్నారు.